# పిల్లల పాటలు

ప్రొద్దున్నే ప్రొద్దున్నే లేద్దామూ
పూల వనానికి పోదామూ
కోసిన పూలు రాసులుగా పోద్దామూ
సాలి వారింటికాడ సన్న దారమూ తెద్దామూ
దాసరి వారింటికాడ సన్నసూది కొందామూ
అన్నిటిని దండలుగా గుచ్చుదామూ
దేవుడి గుళ్ళోకి పోదామూ
కిరకిర తలుపులు తీద్దామూ
దేవుడి మెడలో వేద్దామూ

మన చిన్నారులు పువ్వులేరి, దండలు గుచ్చి, దేవుడి మెడలో దైవభక్తితో వేయటం ఈ చిన్నారి గేయం ద్వారా నేర్చుకుంటారు. ఇది గుంటూరు జిల్లాలో ప్రసిద్ధి పొందిన గేయం అని తెలియవచ్చింది.